వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

పేజీలు : 05

శనివారం 1, ఆగస్టు 2026 | సంపుటి : 03 | సంచిక : 161





## గుండె అవిసిపోయేలా

# 'పెద్ది'కి తుది వీడ్కోలు

### ఉద్యమకారుడి మృతితో కన్నీటి సాగరమైన ఓరుగల్లు

- గిర్నిబావి నుంచి ప్రారంభమైన సుదర్శన్ రెడ్డి అంతిమయాత్ర
- ఉదయం 9 నుంచి సాయంత్రం 7 వరకు సాగిన కడసారి ప్రయాణం
- చివరి చూపు కోసం పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు, పార్టీల నేతలు, కార్యకర్తలు
- జనసంద్రమైన నర్సంపేట.. కిక్కిరిసిన రహదారులు
- కేటీఆర్, హరీష్ రావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మాజీ మంత్రులు నివాళులు
- స్వగ్రామం నల్లబెల్లిలో ముగిసిన అంత్యక్రియలు
- అధికారిక లాంఛనాలతో స్మారక గౌరవం..
- అశ్రునయనాలతో మునిగిపోయిన నియోజకవర్గం

వివరాలు, ఫొటోలు లోపలిపేజీల్లో..



తెలంగాణ మలిదశ ఉద్యమంలో అలుపెరగక పోరాడి, నమ్ముకున్న మట్టికి, నర్సంపేట ప్రజలకు శ్వాస ఉన్నంతవరకు అండగా నిలిచిన ఓరుగల్లు 'అగ్నిశిఖ', మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రస్థానం కన్నీటి సాగరంలో ముగిసింది. తీవ్ర అనారోగ్యంతో గురువారం అర్ధరాత్రి హైదరాబాద్ యశోద ఆస్పత్రిలో ఆయన కన్నుమూశారన్న వార్త పిడుగుపాటులా మారగా.. ఓరుగల్లు నేల శోకసంద్రమైంది. ఉద్యమ నాయకుడికి, తమ ఇంటి బిడ్డకు కడసారి వీడ్కోలు పలికేందుకు నియోజకవర్గం అశ్రునయనాలతో మునిగిపోయింది. కదిలివచ్చిన జనసముద్రం నడుమ, రోదనల పూలవర్షంలో శుక్రవారం రాత్రి ఆయన స్వగ్రామం నల్లబెల్లిలో అధికారిక లాంఛనాలతో 'పెద్ది'కి నర్సంపేట వీడ్కోలు పలికింది.

-అక్షరదర్బార్, నర్సంపేట



## రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసులు

- ప్రభుత్వ ధాన్యం మాయమైన మిల్లులను సందర్శించిన పోలీసు అధికారులు
- మాయమైన ప్రభుత్వ ధాన్యంపై పౌరసరఫరాల శాఖ చర్యలు
- బాధ్యులైన రైస్ మిల్లర్లను అరెస్టు చేస్తామన్న ఏసీపీ

4